క్లుప్తంగా

బ్యాగుల పంపిణీ



వింజమూరు(ఉదయగిరి): పట్టణంలోని గిరిజన కాలనీ, అశోక్‌నగర్‌కు చెందిన సుమారు 50 మంది విద్యార్థులకు పాస్టర్ ఏసుదాసు శుక్రవారం ఉచితంగా బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఏటా పేద విద్యార్థులకు తమవంతు సాయంగా బ్యాగులు, నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఏసుదాసు తెలిపారు.

తూర్పుబోయమడుగులలో ఆరోగ్యసురక్ష శిబిరం



వరికుంటపాడు: మండలంలోని తూర్పుబోయ మడుగులలో రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్య నిపుణులు కరిష్మా,ఠాగూర్, కోటేశ్వరరావు 252 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీడీఓ తోట వెంకటకృష్ణకుమారి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

17 నుంచి సీతారాముల ఉత్సవాలు

వరికుంటపాడు : మండలంలోని సాతువారిపల్లిలోని రామాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న ఉత్సవాలకు అంకురార్పణ, నవగ్రహ మండపారాధన, శాంతి హోమం, 18న ఉత్సవ సీతారాముల కల్యాణ మహోత్సవం, గ్రామోత్సవం, 19న వసంతోత్సవం, పారువేట, లంకా దహనం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ అన్నదానం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా వైఎస్సార్‌సీపీ



కావలి: రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచిందని వడ్డెర సంఘ రాష్ట్రాధ్యక్షుడు తన్నీరు ధర్మరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక సాధికారతలో భాగంగా అట్టడుగు వర్గాలకు అండగా నిలిచింది, రాజ్యాధికారం అందించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ పథకాల అమలు ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని వివరించారు. బడుగు, బలహీన వర్గాలు బాగుపడాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అధికారంలోకి రావాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఆలయం పాలక మండలి సభ్యుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, వడ్డెర సంఘ నాయకులు వల్లెపు శీనయ్య, దేవెళ్ల నారాయణ, ఉప్పు వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హామీలివ్వడం.. మోసం చేయడం బాబు నైజం



సీతారామపురం: ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక మోసం చేయడం చంద్రబాబు నైజమని మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు పేర్కొన్నారు. సీతారామపురంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రజలను మాయ చేస్తున్నారని, నమ్మి మోసపోవద్దని సూచించారు. 2014 ఎన్నికల సమయంలో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తానని హామీలు గుప్పించి బాబు నిలువునా ముంచాడని చెప్పారు. వ్యవసాయ, డ్వాక్రా రుణాలను మాఫీ చేయలేదని గుర్తుచేశారు. చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో నాయకుల జేబులు నింపడమే తప్ప పేదల సంక్షేమం కోసం ఏనాడూ ఆలోచించలేదన్నారు. పేదల సంక్షేమానికి తపించే జగనన్నకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల ని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి రాష్ట్రానికి చంద్రగ్రహణం నుంచి విముక్తి కలిగించాలన్నారు. నాయకులు జీ వేణుగోపాల్‌రెడ్డి, కే జనార్దన్‌రెడ్డి, తిరుమలరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అబ్బిరెడ్డి, కాకర్ల కృష్ణయ్య, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొల్లినేని దెబ్బ..కాకర్ల విలవిల

- ఎన్నికలకు రెండ్రోజుల ముందు చేతులెత్తేసిన బొల్లినేని వర్గీయులు
- కాకర్ల వద్ద ఉంటూనే దెబ్బతీసేందుకు ప్లాన్
- ఓడించేందుకు నేతలకు నగదు ఎరగా వేసిన బొల్లినేని
- ఓటమి తప్పదన్న ఆందోళనలో కాకర్ల వర్గీయులు



ఉదయగిరి: ఉదయగిరి టీడీపీ సీటును తనను కాదని ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కు టికెట్ ఇవ్వడాన్ని బొల్లినేని రామారావు జీర్ణించుకోలేకపోతున్నారు. తనను కాదని ఇతరులకు ఇస్తే తన సత్తా ఏంటో చూపిస్తానని అధిష్టానాన్ని హెచ్చరించినప్పటికీ ఖాతరు చేయకుండా కాకర్లకు సీటు ఇవ్వడంతో ఎన్నికలకు రెండ్రోజుల ముందు తన ప్లాన్‌ను అమలు చేసి ఓడించేందుకు బొల్లినేని తెరచాటు యత్నాలు ప్రారంభించారు. బొల్లినేనిని వారించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ఎంత ప్రయత్నించినా ఆయనపైకి మౌనంగా ఉన్నా లోలోన రగిలిపోతూనే ఉన్నారు. మార్చి 14న విడుదల చేసిన మొదటి జాబితాలో కాకర్ల సురేష్ పేరును టీడీపీ అధిష్టానం ప్రకటించింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన బొల్లినేని తన గొంతును చంద్రబాబు కోశారంటూ బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఎట్టకేలకు చంద్రబాబు మధ్యవర్తుల ద్వారా బొల్లినేనితో సంప్రదింపులు జరిపి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో చంద్రబాబుతో జిల్లా నేత బీద రవిచంద్రతో కలిసి బొల్లినేని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాకర్ల గెలుపునకు సహకరించే విధంగా బొల్లినేనిని చంద్రబాబు బలవంతంగా ఒప్పిస్తూ పార్టీ జాతీయ ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టారు. అయినా బొల్లినేని ఉదయగిరికి వచ్చి కాకర్లతో కలిసి పనిచేయలేదు. వింజమూరులో జరిగిన ప్రజాగళం సభకు చంద్రబాబు వచ్చినప్పటికీ ఆయన్ని కలిగిరిలోనే కలిసి సభకు డుమ్మా కొట్టారు. దీంతో ఉదయగిరి టీడీపీలో అసమ్మతి సెగ అలా కొనసాగుతూనే వచ్చింది. ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ రెండుసార్లు బొల్లినేనిని కలిసి తన గెలుపునకు సహకరించాల్సిందిగా ప్రాధేయపడినప్పటికీ తగిన స్పందన ఇవ్వకపోగా పరుష పదజాలం ఉపయోగించారు. దీంతో బొల్లినేనితో ప్రమేయం లేకుండానే కాకర్ల ఎన్నికలకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో కాకర్లకు సహకరించొద్దంటూ బొల్లినేని తన వర్గీయులను ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉంచారు. దీంతో టీడీపీ అధిష్టానం మరోసారి రంగంలోకి దిగి బొల్లినేనికి, కాకర్లకు సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేసింది. ఎట్టకేలకు మౌనంగా ఉన్న బొల్లినేని కాకర్ల సురేష్ నామినేషన్ సమయంలో తనకు గౌరవప్రదమైన ఆహ్వానం అందలేదని బహిరంగంగా చెప్పి ఉదయగిరిలో టీడీపీ గెలవడం క్లిష్టమేనంటూ తెగేసి చెప్పి రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

కాకర్లను ఓడించేందుకు తెరచాటు ప్రయత్నాలు

ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవకుండా ఉండేందుకు బొల్లినేని పక్కాప్లాన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. నిత్యం తన ముఖ్య అనుచరులతో ఫోన్‌లో టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ కాకర్లను బలహీనపరిచే రీతిగా వ్యూహరచన చేస్తున్నారు. పోలింగ్‌కు మరో మూడ్రోజులు మాత్రమే మిగిలివున్న తరుణంలో కొన్ని మండలాల్లో ఉన్న తన ముఖ్యఅనుచరులకు పెద్ద మొత్తంలో నగదు అందజేసి కాకర్ల గెలుపునకు సహకరించొద్దని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వాదనకు బలం చేకూరుస్తూ రెండు, మూడు మండలాలకు చెందిన బొల్లినేని వర్గీయులు గత రెండ్రోజుల నుంచి ప్రచార కార్యక్రమాల్లో సైతం పాల్గొనడం లేదు. ఈ విషయాన్ని కాకర్ల అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా, ఎన్నికలకు రెండ్రోజులే గడువు ఉన్నందున బొల్లినేనిని ఇప్పుడేమీ చేయలేమని, లోపం లేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించినట్లుగా తెలుస్తోంది. బొల్లినేని రామారావు నియోజకవర్గంలో ఉన్న సుమారు 25 మంది తన ముఖ్యఅనుచరులకు రూ.కోటి వరకు నగదును వారి ఖాతాలకు పంపించినట్లు సమాచారం. ఆయా గ్రామాల్లో సైకిల్‌కు వేయకుండా ఓటు వేయకుండా నోటా గుర్తుపై వేయించాలని బొల్లినేని చెప్పినట్లు టీడీపీ వర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో గెలుపుపై ఎంతో ధీమాగా ఉన్న కాకర్ల వర్గీయులు బొల్లినేని దెబ్బకు ఒక్కసారిగా ఢీలాపడిపోయారు.

చంద్రబాబుకు పరాజయం తప్పదు

- కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి. పక్కన మాజీ ఎమ్మెల్యే విష్ణు

కావలి: చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో అంతా బూటకమని ప్రజలు గుర్తించారని, ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 14,15 వార్డుల పరిధిలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటిల నీతి కలిగిన చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడన్నారు. చంద్రబాబు ఎలాగైన ఎన్నికల్లో గెలవాలనే తాపత్రయంతో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఆస్తి హక్కుపై అపోహలు కల్పిస్తున్నారన్నారు. చంద్రబాబు లాంటి దివాలాకోరు రాజకీయ నాయకుడు ఎక్కడా ఉండడన్నారు. సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోదీ అనకాపల్లి వచ్చినప్పుడు 'పేదల భూములకు రక్షణ కల్పించేందుకే నీతి ఆయోగ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ప్రతిపాదించిందని..రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తుందని..ఈ చట్టంతో ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని..ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారని' వివరించారు. మరి మీరు చెబుతున్నది అబద్ధం అని తెలిసిపోయింది కదా చంద్రబాబు, తల ఎక్కడ పెట్టుకుంటావు? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. సంక్షేమ పథకాల ద్వారా రైతులు, మహిళలు, విద్యార్థులకు అందాల్సిన నగదును అడ్డుకునేందుకు చంద్రబాబు పన్నిన కుట్రలను హైకోర్టు పటాపంచలు చేసిందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏతో పొత్తు పెట్టుకుని..కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిధుల పంపిణీని అడ్డుకునేందుకు చంద్రబాబు ముఠా కొద్దిరోజులుగా ప్రయత్నిస్తోందన్నారు. అవన్నీ ఐదేళ్లుగా కొనసాగుతున్న పథకాలు అని, లబ్ధిదారులు కూడా పాతవారేనని..వాటికి ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఎన్నిసార్లు విన్నవించినా చంద్రబాబు ఒత్తిడితో వాటిని పట్టించుకోలేదన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు జోక్యంతో చంద్రబాబు నీతిమాలిన కుట్రలు భగ్నమయ్యాయని వివరించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యా దీవెనతో పాటు మహిళలకు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, ఈబీసీ నేస్తం కింద రూ.14,165 కోట్లు అందనున్నట్లు తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయి రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. శ్రీశైలం ఆలయ పాలక మండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ మంద శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపతి, కమతం వేణు, గోళ్ల మాధవ, వల్లె శీనయ్య, ముంగమూరు మహేష్‌రెడ్డి, కొరిమెర్ల సురేష్‌రెడ్డి, వేలమూరి హరిప్రసాద్‌రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం.. పడిలేచిన కెరటం

- ఉదయగిరిలో 2014లో 77.11 శాతం
- 2019లో 78.6 శాతం
- ఏటేటా పెరుగుతున్న ఓటర్లు



పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఓటర్లు (ఫైల్)

ఉదయగిరి: నియోజకవర్గంలో ఓటరు చైతన్యం ప్రతి సార్వత్రిక ఎన్నికలకు పెరుగుతూ వస్తోంది. 1952లో నందిపాడు నియోజకవర్గ కేంద్రంగా తొలిసారి ఎన్నికలు జరిగాయి. అనంతరం 1955 నుంచి ఉదయగిరి కేంద్రంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతూ ఉన్నాయి. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. అప్పటి నుంచి ప్రతి ఐదేళ్లకోసారి ఓటింగ్ శాతం పెరుగుతూ, తగ్గుతూ వస్తోంది. నియోజకవర్గ చరిత్రలో 2012 ఉపఎన్నికల్లో మాత్రమే అత్యధికంగా 81.8 శాతం పోలింగ్ నమోదైంది. ప్రతి సార్వత్రిక ఎన్నికలకు ఎంతో కొంత ఓటర్ల సంఖ్య పెరుగుతూ వస్తున్నా పోలింగ్ శాతం మాత్రం పడిలేచిన కెరటంలా కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం అన్ని విధాలా ఓటర్లలో చైతన్యం కలిగించే ప్రయత్నం చేస్తోంది. అయితే దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందనేది ఈ నెల 13న తేలనుంది.

పోలింగ్ సరళి ఇలా..

సంవత్సరం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
1955	51,003	23,865	46
1962	55,791	35,482	63
1967	85,316	56,667	66
1972	94,973	55,529	58
1978	1,03,904	70,436	67
1983	1,09,166	72,790	66
1985	1,14,705	70,976	61
1989	1,35,106	92,318	68
1994	1,23,990	85,601	69
1999	1,35,903	90,201	66
2004	1,20,191	89,323	74
2009	2,03,782	1,47,883	72
2012	1,95,962	1,60,410	81.8
2014	2,26,246	1,42,883	77.11
2019	2,31,037	2,31,026	78.68

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు పెద్దపీట

- మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసినట్లు ఆ పార్టీ నెల్లూరు లోక్‌సభ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. స్థానిక కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో గురువారం రాత్రి నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారని తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్య వర్గాలకు కీలక పదవులు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నీలం సాయికుమార్, బాలకృష్ణంరాజు, ఉస్మాన్‌షరీఫ్, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం



తాటిచెట్లపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి, పక్కన ఎంపీ బీద, మన్నెమాల

బిట్రగుంట: మత్స్యకారుల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలంలోని తీరప్రాంత మత్స్యకార గ్రామాలైన చెన్నారాయునిపాళెం, తాటిచెట్లపాళెం, బంగారుపాళెం, తదితర గ్రామాల్లో గురువారం రాత్రి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి మత్స్యకారులు పెద్దఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేనంతగా వేలాదిగా తరలివచ్చిన గంగపుత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడాలన్నా, తీరప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. గత ఐదేళ్ల పాలనలో తీరప్రాంత గ్రామాల అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. రామాయపట్నంపోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలే ఇందుకు నిదర్శనమన్నారు. తీరప్రాంత గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నెమాల సుకుమార్ రెడ్డి, మత్స్యకార గ్రామాల కాపులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు



జీ చెరువుపల్లిలో ప్రచారం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చంద్రబాబు బూటకపు మేనిఫెస్టో, మాయమాటలు, అబద్ధపు హామీలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని సంజీవరాజుపల్లి, జీ చెరువుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామస్తులు మేకపాటికి హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి రాజగోపాల్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, జగన్ పాలనలో మంచి ఎవరి హయాంలో జరిగిందో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరో రెండ్రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరారు. టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ఓటర్లను డబ్బుతో కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఎవరిచ్చినా తీసుకొని జగనన్నకు అండగా నిలవాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలకు ప్రస్తుతం జరుగుతున్న మంచి కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మూలె వినయ్‌రెడ్డి, మోది రామాంజనేయు లు, చేజర్ల సుబ్బారెడ్డి, జి.ఓబుల్‌రెడ్డి, రామ రాజు, రవి, సంజీవరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి



సీతారామపురం:అయ్యవారిపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొండాపురం: రేణమాలలో..



కొండాపురం: కొమ్మిలో..

సీతారామపురం: వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి కోరారు. మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుధీర్, ఖాసీంపీరా, జేసీఎస్ కన్వీనర్ మాబయ్య, వైఎస్సాసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రేణమాలలో ఇంటింటా ప్రచారం

కొండాపురం: మండలంలోని రేణమాల పంచాయతీలో గుడవళ్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కర్తం సుహాసిని, కర్తం మనోజ్‌కుమార్, వైస్‌సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, రహ్మతుల్లా, కండి బాబు, నరసారెడ్డి, ఆటో శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

కొమ్మిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ యరజాల మాల్యాద్రి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వాచి మాధవయ్య, హరికృష్ణ, ఎడ్లపల్లి కార్తీక్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

అయోమయం..అస్త్ర సన్యాసం

- భారీ ప్రదర్శనల పేరుతో హడావిడి.. చివరి క్షణంలో విరమణ
- నామినేషన్‌కు ముందు, పోలింగ్‌కు ముందు అదే పరిస్థితి
- కావ్య తీరుతో క్యాడర్ బేజారు

కావలి: కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో పదేపదే కాడి దించేస్తుండడంతో క్యాడర్‌లో తీవ్ర అయోమయం నెలకొంది. భారీ బల ప్రదర్శనల పేరుతో హడావిడి చేసి చివరి క్షణంలో విరమించుకుంటుండడంతో అంతో ఇంతో నిజాయితీగా పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకులు బేజారవుతున్నారు. నామినేషన్‌కు ముందు భారీ ప్రదర్శనకు జనసమీకరణ పేరుతో కావ్య హడావిడి చేసిన విషయం తెలిసిందే. నామినేషన్ రోజే గెలుపు ఎవరిదో తేల్చేస్తానంటూ ఉత్తరకుమారుడిలా ప్రగల్భాలు పలకడంతో సొంత పార్టీ కార్యకర్తలతో పాటు మిత్రపక్షాలు కూడా జనసమీకరణలో తలమునకలయ్యాయి. సరిగ్గా నామినేషన్‌కు ఒక్కరోజు ముందు బలప్రదర్శనను విరమించుకుని ఒంటరిగానే వేస్తున్నట్లు ప్రకటించాడు. దీంతో క్యాడర్, మిత్రపక్షాలు ఒక్కసారిగా ఖంగుతిన్నాయి. ప్రజల్లో పరువు పోయిందంటూ ఆ రోజే పార్టీ జెండాలను విసిరిగొట్టారు. ఆ తరువాత కొద్దిరోజులకే కావ్య నిలకడలేని మనస్తత్వాన్ని గుర్తించిన పలువురు సీనియర్ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు టీడీపీకి స్వస్తి చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇదే తరహాలో ఎన్నికల ప్రచారం ముగింపునకు ఒక్కరోజు ముందు కూడా కావ్య టీడీపీ క్యాడర్‌ను, మిత్రపక్షాలను నిలువునా ముంచాడు. ప్రచారం ముగింపు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రపక్షాలతో కలిసి కావలిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ముందుగా ప్రకటించాడు. ర్యాలీకి వచ్చే జనాలతో వైఎస్సార్ సీపీకి దిమ్మతిరగడం ఖాయమని చాలెంజ్ కూడా చేశాడు. ఈ సారైనా పరువు కాపాడుకుందామని టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసమీకరణలో సీరియస్‌గా నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి పదిగంటల వరకు కూడా గ్రామాల్లో జనసమీకరణ కోసం తిరుగుతూనే ఉన్నారు. ఇంతలోనే కావ్య కార్యాలయం నుంచి అందరికీ వాట్సప్ మెసేజ్ వచ్చింది. సాంకేతిక కారణాలతో ర్యాలీను రద్దు చేసుకుంటున్నట్లు అందులో సమాచారం ఉండడంతో కార్యకర్తలు, నాయకులు బిత్తరపోయారు. సాంకేతిక కారణాలతో ర్యాలీని రద్దు చేసుకోవడం ఏంటో అర్థం కాక జుట్టు పీక్కున్నారు. అనవసరంగా కావ్య మాటలు నమ్మి మళ్లీ మోసపోయామని బిక్కమోహం వేశారు. కరెక్ట్‌గా పోలింగ్‌కు 48 గంటల ముందు కావ్య ర్యాలీని రద్దు చేసుకుని అస్త్ర సన్యాసం చేయడంతో కావలి బరిలో గెలుపు ఎవరిది అనేది స్పష్టమైపోయిందని టీడీపీ సీనియర్ నాయకులే చెబుతున్నారు. కావలి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి విజయం ఖాయమని కావ్య కార్యాలయం నుంచే గుసగుసలు ప్రారంభం కావడం విశేషం.

క్లుప్తంగా

రేపటి నుంచి మూలస్థానేశ్వరునికి వసంతోత్సవాలు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో వైశాఖ మాసం సందర్భంగా ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు వసంతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. అలాగే 12వ తేదీన జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు జరుగుతాయని తెలిపారు. వసంతోత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ అలంకారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

కరపత్రాల పంపిణీ

నెల్లూరు(బృందావనం): మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ శుక్రవారం నెల్లూరు నగరంలో కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఎస్.మస్తానయ్య తెలిపారు. ఓటుకు నోటు వద్దు–నిజాయతీ ముద్దు.. సేవ్ డెమోక్రసీ అంటూ ప్రచారం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మద్యం, నగదు తదితర ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.అనిల్, నవీన్, సుమన్, రమణయ్య పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ



నెల్లూరు(బృందావనం): నగరంలోని పడారుపల్లి ఆచార్య పీసీరెడ్డి సమాజ మందిరంలో కావలిరెడ్డి మల్లికార్జునరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని భార్య మాలతి సౌజన్యంతో క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగులు, పేదలకు శుక్రవారం ఆహార పొట్లాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపీనాథ్‌రెడ్డి, శారద, రాజ్యలక్ష్మి, గుమ్మడి రాజగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామికి లక్ష మల్లెలార్చన



ప్రత్యేక అలంకరణలో శ్రీవారు, అమ్మవార్లు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా శుక్రవారం వెంకటేశ్వరస్వామికి లక్ష మల్లెలార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని వెంకటేశ్వరపురంలో ఉన్న శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో అక్షయ తృతీయ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సామూహిక లక్ష మల్లెలార్చన పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముత్తైదువులకు పసుపు, గాజులు, సుమంగళి ద్రవ్యాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి చిమటా శేషగిరిరావు – హరిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వీధి కుక్కల దాడిలో ఇరువురికి గాయాలు



వీధి కుక్కల దాడిలో మహిళ కాలికి తీవ్రగాయాలైన దృశ్యం

నెల్లూరు(బారకాసు): నగరంలోని బాలాజీనగర్ ప్రాంతం కొప్పర్తివారి వీధిలో వీధి కుక్కల దాడిలో ఇరువురు గాయాలపాలైన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. బాలాజీనగర్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ రాత్రి గురువారం 7 గంటల సమయంలో వీధిలో నడుచుకుంటూ వెళ్తుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. కుక్కలు ఆమెను కరవడంతోపాటు, గోళ్లతో గీకడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి బాధిత మహిళను చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ క్రమంలోనే కొంత సమయం తరువాత మరో మహిళ అదే వీధిలో వెళ్తుండగా ఆమెపై కూడా కుక్కలు దాడి చేశాయి. ఆ మహిళకు స్వల్పగాయాలయ్యాయి. ఈ విషయాన్ని నగరపాలక సంస్థకు చెందిన వెటర్నరీ డాక్టర్ మదన్‌మోహన్‌కు తెలియజేయగా శనివారం ఆ వీధిలోని కుక్కలను పట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగనన్న పాలనకు జై కొడుదాం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి
- మహిమలూరు, రామస్వామిపల్లిలో మేకపాటికి ఘన స్వాగతం



మహిమలూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ : ప్రజలు బాగుండాలి, అభివృద్ధిలో రాష్ట్రం ముందుండాలని భావిస్తే జగన్ పాలనకు జైకొట్టి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు మండలం మహిమలూరు, రామస్వామిపల్లి గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పంచాయతీలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలాటాలు, డీజే నృత్యాలతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ ఇలా వ్యవస్థలు ఏర్పాటు చేయడం ద్వారా 12 మంది అధికారులు మీ గ్రామంలోనే ఉంటూ మీకు సేవలు చేస్తున్నారని వివరించారు. మహిమలూరు అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగనన్న రూ.30 కోట్లు అందజేస్తే గత ప్రభుత్వంలో చంద్రబాబు కేవలం రూ.90 లక్షలు మాత్రమే అందజేశారన్నారు. నవరత్నాల పథకాలతో మరింత సంక్షేమాన్ని అందించేలా సీఎం జగనన్న మేనిఫెస్టో రూపకల్పన చేసినట్లు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో జగనన్న సారథులుగా తనను, నెల్లూరు పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నందా ఓబులేసు, నిజమాల నరసింహులు, సానా వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



మాట్లాడుతున్న తహసీల్దార్ రవికుమార్

అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట మండల పరిధిలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని తహసీల్దార్ రవికుమార్ కోరారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలో దాదాపు 38 బూత్‌లను ఏర్పాటు చేశామని, 27,643 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేశామని, వికలాంగులకు వీల్‌చైర్ సైతం అందుబాటులో ఉంచామని తెలియజేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద మెడికల్ క్యాంపు సైతం ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఏఎస్‌పేట మండలంలో పది సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, అక్కడ స్పెషల్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

జాతీయ క్రీడాకారుడికి ఆర్థిక సాయం



ఆత్మకూరు : పట్టణానికి చెందిన జాతీయ క్రీడాకారుడు పి.సాయికిరణ్‌కు స్థానిక వైఎస్సార్‌సీపీ నేత శుక్రవారం ఆర్థికసాయం అందించారు. సాయికిరణ్ పెన్‌కాక్ సిలాట్ నేషనల్ రిఫరీ అండ్ జ్యూరీ కోర్సుకు ఎంపికయ్యాడు. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్ ఇండోర్ స్టేడియంలో ఈ క్రీడలు జరుగనున్నాయి. కాగా అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జె.ప్రణీత్ రూ.15 వేల ఆర్థిక సాయాన్ని ఆయన కార్యాలయంలో అందజేశారు. ట్రస్ట్ సభ్యులు సందీప్, కుమార్, యాసీన్, టి.అశోక్, వెంకీ, రాజు తదితరులు ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘించి ప్రచారాలు చేస్తే చర్యలు

- గడువు అనంతరం ప్రచారాలపై నిఘా ఉంచండి
- పోలీస్ అధికారులకు సూచించిన ఆర్‌ఓ వికాస్‌మర్మత్



అధికారులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించి ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనంలో శుక్రవారం పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్‌మర్మత్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారాలకు అనుమతి ఉందన్నారు. గడువు ముగిసిన తరువాత నుంచి నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా ప్రచారాలు జరుగుతున్నాయేమోనని ఆయా ప్రాంతాల్లో పోలీసులు నిఘా ఉంచాలని తెలిపారు. 12వ తేదీన చేసే ప్రచారం ఏమాత్రం ఆర్భాటం లేకుండా కేవలం అభ్యర్థి తనతోపాటు మరో ముగ్గురితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరుకు నమస్కారం చేసుకుంటూ వెళ్లాలన్నారు.

అలాకాకుండా అధిక మందితో కలిసి ప్రచారం చేయడం, సభలు నిర్వహించడం, మైకుల ద్వారా ప్రచారం చేయడంపై దృష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అలా ఎక్కడైనా జరుగుతుంటే వెంటనే వాటిని అడ్డుకుని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పొరపాటున ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గొడవలు సృష్టించి తద్వారా ఎన్నికలకు ఆటంకం కలిగించే పరిస్థితి లేకుండా పటిష్టంగా నిఘా ఉంచాలన్నారు.

బీఎల్వోలతో సమావేశం



మాట్లాడుతున్న తహసీల్దార్ నరసింహారావు

సోమశిల : అనంతసాగరం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై బీఎల్వోలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాజ్ మస్రూర్, ఎస్సైలు సూర్యప్రకాష్‌రెడ్డి, సుబ్బారావు, ఎంఈఓ–2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్ ఓటరుకు మాత్రమే అందించండి

- రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లందరికీ అవగాహన కల్పించాలని, ఓటరు స్లిప్ సంబంధిత ఓటరుకు, వారి రక్తసంబధీకులకు మాత్రమే అందజేయాలని నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్‌మర్మత్ బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల తనిఖీల్లో భాగంగా స్థానిక జెండా వీధిలోని పీఎస్ఎం హైస్కూల్, మూలాపేటలోని ఈఎస్సార్ఎం హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీర్లు, బూత్‌లెవల్ అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ ఓటరు స్లిప్‌ల పంపిణీలో ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా సూపర్‌వైజర్లు, ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు అధికారులు, సిబ్బంది సిద్ధం కావాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషి చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం మరుగుదొడ్లు, షామియానాలు, బారికేడ్లు, వైద్యశిబిరాల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్, ఫ్యాన్లు, ర్యాంపులు, వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్స్ తదితర మౌలిక వసతులను కల్పించి ఓటర్లకు అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించాలని ఆర్‌ఓ ఆదేశించారు.

ఎంపీ కృష్ణయ్యపై దాడి హేయం

- బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణ యాదవ్



చేజర్ల : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై దాడి హేయమని బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయల మురళీకృష్ణయాదవ్ అన్నారు. చేజర్లలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు సభలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తుండగా టీడీపీ రౌడీమూకలు రాయితో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఆత్మకూరురూరల్ : ప్రచారం చేస్తున్న మేకపాటి శ్రీకీర్తిరెడ్డి



ఆత్మకూరు : 14వ వార్డులో..



ఆత్మకూరు : 20వ వార్డులో..



సోమశిల : పడమటికంభంపాడులో..

ఆత్మకూరురూరల్ : గడిచిన ఐదేళ్లలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తిరెడ్డి కోరారు. మండలంలోని ఆరవీడు, ఆరవీడు జంగాలపల్లి, సాతానుపల్లి, రామాపురం, కరటంపాడు పంచాయతీల పరిధిలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేకపాటి వంశం ప్రజాసేవకు అంకితమైందని, జగనన్న ఆశీస్సులతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరుతో సొంత నిధులు వెచ్చించి రాబోయే ఐదేళ్లలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతామని వివరించారు. కార్యక్రమంలో శ్రీకీర్తిరెడ్డి సోదరుడు అమిత్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, సర్పంచ్‌లు ప్రసాద్‌రెడ్డి, సతీష్ నాయుడు, బొలిగర్ల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు సూరం ప్రసాద్‌రెడ్డి, రమేష్ నాయుడు, ఉస్మాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించండి

ఆత్మకూరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ఆయన ఎంపిక చేసిన అభ్యర్థులను గెలిపించాలని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1, 2, 5, 14, 19, 20 వార్డుల్లో శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు ఎం.రాజశేఖర్, శివకోటారెడ్డి, షేక్.మహబూబ్‌బాషా, పాడమేకల పెంచలయ్య, కొండా స్వరూపరాణి, ఇన్‌చార్జిలు నందవరం ప్రసాద్, కొండా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నందవరం ప్రతాప్, ఆండ్రా వెంకట సుబ్బారెడ్డి, టైలర్‌బాషా, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

చేజర్ల : అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ అన్నారు. మండలంలోని వావిలేరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదమంచి వెంకటరత్నం నాయుడు, వంశీ, వెంకటేశ్, రామాంజనేయులు, బుజ్జయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రతాప్ పాల్గొన్నారు.

పడమటికంభంపాడులో..

సోమశిల : మండలంలోని పడమటికంభంపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి గడపకు వెళ్లి బ్యాలెట్ నమూనాపై ప్రజలకు అవగాహన కల్పించి ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగులకుంట పెంచలరెడ్డి, వద్దుబోయిన వెంకటేశ్వర్లురెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం

చేజర్ల : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పేదల ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రమైన చేజర్ల గ్రామం తూర్పువీధి, గిరిజన కాలనీ, దక్షిణపు వీధి, బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తూమాటి వంశీకృష్ణారెడ్డి, మాలకొండారెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, దామోదర్‌రెడ్డి, ఉడత పుల్లయ్య యాదవ్, కో–ఆప్షన్ సభ్యులు బషీర్ అహ్మద్, పఠాన్ రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలి

సోమశిల : అనంతసాగరంలో వైఎస్సార్‌సీపీ నేత సద్దా రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు బ్యాలెట్ నమూనాపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్న ప్రభుత్వం రావాలని, మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీవెనలతో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతసాగరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- సోమశిల : అనంతసాగరం మండలం పడమటికంభంపాడులో జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

పెగళ్లపాడులో..

మర్రిపాడు : మండలంలోని పెగళ్లపాడులో సర్పంచ్ ప్రణవి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం నమూనాల ద్వారా ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



సోమశిల : ప్రజలతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు



చేజర్ల : వావిలేరులో..



సోమశిల : బ్యాలెట్ నమూనాపై అవగాహన కల్పిస్తున్న నాయకులు



చేజర్ల మండల కేంద్రంలో..



మర్రిపాడు : పెగళ్లపాడులో..